


శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు : 10

# కల్వర్తుల ఎత్తు పెంచాలి

**మునిపల్లి. అక్టోబర్24 (ప్రజాజ్యోతి) :** మునిపల్లి మండల పరిధిలోని మన్సాన్ పల్లి, చిన్న చెల్మెడ, బోదపల్లి, ఖమ్మం పల్లి, లింగంపల్లి ,శివార్లలో అతి తక్కువ ఎత్తులో ఉన్న కల్వర్ట్ లతో వర్షము నీరు పైనుండి పారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ ప్రాంతాల ప్రజలు అంటున్నారు. ఈ సంవత్సరము లో అతి భారీ వర్షాలు కురిశాయి. ఈ నే పథ్య ములో వరద ఉధృతి పెరిగింది అని అంటున్నారు.



# మిషన్ భగీరథ నీటికి అంతరాయం



మిషన్ భగీరథ నీటికి అంతరాయం కలుగుతుందని మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పల్లవి తెలిపారు. హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట పంపింగ్ స్టేషను ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి మాట్లాడుతూ హవేలీ ఘన్‌పూర్ మండలంలోని 32 గ్రామాలకు, అలాగే మెదక్ మండలంలోని 2 గ్రామాలకు జక్కనపేట్ ఐపీఎస్ (ఇంటర్మీడియట్ పంపింగ్ స్టేషన్) నుండి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని అయితే, జక్కనపేట్ పంపింగ్ స్టేషన్‌లోని రెండు పంపులు పనిచేయకపోవడంతో, వాటి మరమ్మత్తుల కోసం...

# మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పెండింగ్ పనులు పూర్తి చేయాలి.. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి, రైతులకు ఇబ్బంది లేకుండా చూడలి

అధికారుల సమీక్షలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు

అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరపర, శ్రీ సంక్షేమ, పారిశ్రామిక, ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి శాఖల, గృహ నిర్మాణ, విద్యుత్, మున్సిపాలిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



# విద్యా వెలుగులు ప్రసరించాలని మల్లేపల్లి పాఠశాలలో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ.

కొండాపూర్ ప్రజా జ్యోతి

మండలంల పరిధిలోని మల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దాత, మల్లేపల్లి ఆయిల్ రెడ్డి కుటుంబానికి చెందిన నాగరాణి నరసింహారెడ్డి గారు స్వయంగా విగ్రహాన్ని బహుకరించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు చదువుకొని ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను. విద్యే సమాజాన్ని మార్చే శక్తి. ప్రతి విద్యార్థి రోజు సరస్వతి తల్లికి వందనం చేసి విద్యకు గౌరవం ఇవ్వాలి. ప్రతి పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయాలని నా మనసులో కోరిక ఉంది," అని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మికతతో, సాంస్కృతిక వాతావరణంలో జరిగింది.

# మెదక్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

**ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి,**

**రైతులకు ఇబ్బంది లేకుండా చూడలి**

**అధికారుల సమీక్షలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు**

**అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 24:** నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం లోని సమావేశ మందిరంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీ, పంచాయతీరాజ్, నీటిపారుదల, వ్యవసాయ, పౌరసరపర, శ్రీ సంక్షేమ, పారిశ్రామిక, ఎస్సీ ఎస్టీ బీసీ అభివృద్ధి శాఖల, గృహ నిర్మాణ, విద్యుత్, మున్సిపాలిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నాను అన్నారు. నూతన పిహెచ్సి, సబ్ సెంటర్ల నిర్మాణం జరగాలన్నారు. రామాయంపేట హాస్పిటల్ కు నూతన డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటుకు ప్రతిపాదన లు సిద్ధం చేయాలన్నారు .కొత్తపల్లి బ్రిడ్జి, శంకరంపేట్.. మెదక్ రోడ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. దూప్ సింగ్ తండా ఏడుపాయల రోడ్డు, ఏడుపాయల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పాపన్నపేట్ ,కొత్తపల్లి కాలువల మరమ్మతులు చేయాలని రాయినపల్లి, కొంటూరులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు ను మరింత వేగవంతం చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. లోడింగ్ అన్లోడింగ్ కు వాహనాలు సిద్ధం చేశామని, హమాలి కూడా పూర్తి అందుబాటులో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో అపరిశుభ్రం, వీధి దీపాలు వెలగడం లేదని సమస్య ఉందని ఫిర్యాదులు వచ్చాయని, పంచాయతీ అధికారిని త్వరితగతిన ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ ,పట్టణ ప్రాంతాల్లో నిరంతరం పాగింగ్ జరగాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాలుష్య నివారణ చేయాలన్నారు. ప్రజలకు కాలుష్యం ఇబ్బంది ఉంటే ఎంత పెద్ద వారినైనా వదలకుండా ప్రజల గురించి నేను పోరాడుతానని ఉద్ఘాటించారు. అసలైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. కొన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కరెంటు తీగలు వేలాడుతున్నాయని ఫిర్యాదులు వచ్చాయని దాని విద్యుత్ అధికారులు సరి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు ప్రజలతో బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించా లన్నారు.పాత పనులు త్వరగా పూర్తి చేసి,నూతన పనులు ఎమైన ఉంటే ప్రణాళికలు చేసి పంపాలన్నారు. అధికారులు పంపిన ప్రణాళికలు ప్రభుత్వానికి నివేదిస్తామ న్నారు. నిజమైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులన్నీ పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద అపూర్వకంగా కలిసిన గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మాదాపూర్ హైటెక్ కన్వెన్షన్ హైదరాబాదులో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తోగర్పల్లి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నేత గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది జరిగింది.ముఖ్యమంత్రి గౌరీ రెడ్డి శ్రీ రెడ్డిని పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆప్యాయంగా పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అందుకు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం హర్షం వ్యక్తం చేశారు. చాలాకాలం తర్వాత నన్ను పలకరించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యత తో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు.ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం 400 చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నవారు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలకు తెలిపాలని అధికారులకు

## జిల్లా యువజన, క్రీడల అధికారిగా జి. రమేష్ కు అదనపు బాధ్యతలు




**మెదక్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తూప్రాన్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి. రమేష్, గురువారం రోజున జిల్లా యువజన మరియు క్రీడల అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా అధికారి డి. రాధాకిషన్, ఏఎంఓ సుదర్శన్ మూర్తి గార్లతో కలిసి రమేష్ కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, “జిల్లాలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించి, క్రీడల ద్వారా రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచేలా కృషి చేస్తాన”ని తెలిపారు.

## ఫైరింగ్ రేంజ్ సదుపాయాలు పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**నార్సింగి, అక్టోబర్ 24: మన కర్తవ్యం ప్రతినిధి:** నార్సింగి పోలీస్ స్టేషన్ తనిఖీ పూర్తి చేసిన అనంతరం, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారు నార్సింగి గ్రామ శివారులో ఉన్న ఫైరింగ్ రేంజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఫైరింగ్ రేంజ్‌లోని సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, శిక్షణా ప్రాంతం స్థితి గురించి పూర్తిగా అవగాహన పొందారు. సిబ్బంది శిక్షణా ప్రమాణాలు, ఆయుధ వినియోగ విధానాలు, ఫైరింగ్ సాధన పద్ధతులు గురించి వివరాలు తెలుసుకున్నారు. తదనంతరం ఎస్పీ గారు భద్రతా ప్రమాణాల మెరుగుదల, రేంజ్ అప్‌గ్రేడేషన్ మరియు శిక్షణకు అవసరమైన ఆధునిక సదుపాయాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుని ప్రొఫెషనల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

## త్రాగునీటి సమస్యల పరిష్కారానికై అమృత్ 2.0

**అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి**

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్**

**జగిత్యాల :** అమృత్ 2.0 పథకం తెలంగాణ లో నీటి సరఫరా, తోపాటు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన జాతీయ పథకం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో జెడి.అశ్విని, డిటిసిపి.ఏడి.జ్యోతి, సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ సమీక్ష సమీవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూఅటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్

# మిషన్ భగీరథ నీటికి అంతరాయం

**డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ పల్లవి**

**మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 24:** మిషన్ భగీరథ నీటికి అంతరాయం కలుగుతుందని మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పల్లవి తెలిపారు. హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట పంపింగ్ స్టేషను ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీ.ఇ కె. పల్లవి మాట్లాడుతూ హవేలీ ఘన్‌పూర్ మండలంలోని 32 గ్రామాలకు, అలాగే మెదక్ మండలంలోని 2 గ్రామాలకు జక్కనపేట్ ఐపీఎస్ (ఇంటర్మీడియట్ పంపింగ్ స్టేషన్) నుండి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని అయితే, జక్కనపేట్ పంపింగ్ స్టేషన్‌లోని రెండు పంపులు పనిచేయకపోవడంతో, వాటి మరమ్మత్తుల కోసం 3 నుండి 4 రోజులు పంపింగ్ నిలిపివేయడం జరిగింది. మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు స్థానిక నీటి వనరులను వినియోగించు కోవాలని ప్రజలకు సూచించారు. ఈ



కార్యక్రమంలో ఎ.ఇ రజిత, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**విద్యార్థులకు తుపాకుల పని విధానంపై అవగాహన కల్పించిన పోలీసులు**

**మెదక్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజలలో పోలీసు వ్యవస్థపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో సేవాభావం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా నలంద కాలేజీ, గీత కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పోలీసు శాఖ వినియోగించే ఆయుధాలు, రక్షణ పరికరాలు, కమ్యూనికేషన్ పద్ధతులు విద్యార్థులకు చూపించి వాటి ఉపయోగం వివరించారు. పోలీసు అధికారులు ఎకె 47తో పాటు సర్వీస్ రివాల్వర్, రైఫిల్, తుపాకుల రకాలు, వాటి ఫైరింగ్ రేంజ్, నిర్వహణ విధానం గురించి విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. పోలీసులు సాధించే శిక్షణ, రోజువారీ విధులు, నేరాల నివారణలో సాంకేతికత ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి.శివానందం మాట్లాడుతూ "పోలీసు వ్యవస్థపై విద్యార్థుల్లో సానుకూల దృక్పథం పెంపొందడం అవసరం అని తెలిపారు. పోలీసులు ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటారు అని అన్నారు. యువతలో సద్విమర్శ పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలు సహాయపడతాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ యాదగిరి, పోలీస్ సిబ్బంది పాల్గొని



విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా వివిధ ఆయుధాల పనితీరును పరిశీలించారు. కార్యక్రమం ముగింపు సమయంలో విద్యార్థులు పోలీసుల సేవా తపనను అభినందించారు

# విద్యా వెలుగులు ప్రసరించాలని
# మల్లేపల్లి పాఠశాలలో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ.

**దాత నాగరాణి నరసింహారెడ్డి**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంల పరిధిలోని మల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దాత, మల్లేపల్లి ఆయిల్ రెడ్డి కుటుంబానికి చెందిన నాగరాణి నరసింహారెడ్డి గారు స్వయంగా విగ్రహాన్ని బహుకరించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు చదువుకొని ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను. విద్యే సమాజాన్ని మార్చే శక్తి. ప్రతి విద్యార్థి రోజు సరస్వతి తల్లికి వందనం చేసి విద్యకు గౌరవం ఇవ్వాలి. ప్రతి పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయాలని నా మనసులో కోరిక ఉంది," అని




తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మికతతో, సాంస్కృతిక వాతావరణంలో జరిగింది.

## కల్వర్టుల ఎత్తు పెంచాలి.



**మునిపల్లి. అక్టోబర్24 (ప్రజాజ్యోతి) :** మునిపల్లి మండల పరిధిలోని మన్ సాన్ పల్లి, చిన్న చెల్మెడ, బోదపల్లి, ఖమ్మం పల్లి, లింగంపల్లి ,శివార్లలో అతి తక్కువ ఎత్తులో ఉన్న కల్వర్ట్ లతో వర్షము నీరు పైనుండి పారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ ప్రాంతాల ప్రజలు అంటున్నారు. ఈ సంవత్సరము లో అతి భారీ వర్షాలు కురిశాయి.ఈ నే పథ్య ములో వరద ఉధృతి పెరిగింది అని అంటున్నారు. పలుసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వచ్చే సంవత్సరం వరకు కలవర్టు లను సర్వే చేసి యెత్తు పెంచాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు. ఫోటోలు.

## బస్సులో గుండెపోటుతో మహిళ మృతి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్23** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళ గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శుక్రవారం కౌడిపల్లి బస్టాండ్ లో చోటు చేసుకుంది వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర్ మండల సిరిపురం గ్రామానికి చెందిన బాయికాడ బాలమణి (65 )ముగ్గురు ఆడబిడ్డలు ఒక కుమారుడు కాగా అయితే బాలమణి రెండవ కూతురు కొల్చారం మండలం రంగంపేట గ్రామం కాగా బాలమని గురువారం కుమార్తె వద్ద ఉండి శుక్రవారం కౌడిపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి బయలుదేరింది పోతన్ శెట్టిపల్లి నుండి సికింద్రాబాద్ బస్సు ఎక్కి కౌడిపల్లి బస్టాండ్ లో బస్సు ఆగింది బస్సులో ప్రయాణిస్తున్న బాలమని గుండెపోటుకు గురైంది బస్సులో నుంచి కిందికి దింపి ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు సి పి ఆర్ చేసి ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు మృతిదేహాన్ని సిరిపురకు తరలించారు